పలుకు తేనియలు నీ పాటలో చిలికేవు
కోటి వీణియలు నా గుండెలో మీటేవు
ఏ కొమ్మ దాగినావే కోయిలమ్మా
నీ పాటకర్థమేమే కోయిలమ్మా

౧. తీయమామిడి మీద తీయగా హాయిగా
తీయుదువు రాగాలు ఎవరు నేర్పారే
చిగురుటాకులు మెక్కి వగరెక్కు గొంతుతో
పొగరెక్కి ఏమిటే పాడుతున్నావు

౨. నీ పాట భావమును నేనెరుంగను గాని
వినగానే నాగుండె విరహమ్ము పాలాయె
ఆపివేయవె పాట ఓ కోయిలమ్మా
ఓపలేనే మనసు ఓ కోయిలమ్మా